ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
సోమవారం | 12 జనవరి , 2026 | పేజీలు : 06




ఖమ్మంలో జరిగే సిపిఐ బహిరంగ సభను విజయవంతం చేయాలి

# ‘హలో కామ్రేడ్ ...చలో ఖమ్మం’

## జనవరి 18న ఖమ్మంలో సిపిఐ 100 వసంతాల ముగింపు బహిరంగ సభకు తరలిరండి...

### పార్టీ శ్రేణులకు సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి పిలుపు



**ప్రజాపక్షం/దేవరకొండ** : భారత గడ్డపై ఎర్రజెం డాకు వందేళ్లు దాటిన సందర్భంగా ఖమ్మం నగ రంలో జనవరి 18న లక్షలాది మందితో నిర్వ హించే సిపిఐ 100ఏళ్ల ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి పిలుపుని చ్చారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని కామ్రేడ్ పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోని సిపిఐ ఆయా మండల కార్య వర్గ సభ్యుల సమావేశానికి పల్లా వెంకట్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ సిపిఐ వందేళ్ల ప్రస్థానంలో విప్లవ పోరాట ఘట్టాలు వెలకట్టలేని త్యాగాలు అజరామరమని అన్నారు. పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలి చిన ఎర్రజెండా పేద ప్రజలకు అండగా, దున్నేవా డికి భూమి కావాలనే నినాదంతో లక్షలాది ఎక రాల భూమిని పేదలకు పంచిన ఘమైన చరిత్ర గల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. సామ్రాజ్యవాద వ్యతిరేక భూస్వామ్య పెట్టుబడి దారి వర్గాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర సిపిఐదని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భ వించి దేశంలో 100సంవత్సరాల ఉద్యమ పార్టీగా సిపిఐ ఖ్యాతి పొందిందని, స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో ఆనాడే అనేక మంది ఉరికం బాలు ఎక్కి ప్రాణ త్యాగాలు చేసిన వీర చరిత్ర గలది సిపిఐ అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కొ రకు ఫ్యూడల్ సంస్థానాల విముక్తి కొరకు తాడిత, పీడిత జనావళి కొరకు వేలాది మంది ప్రాణాలను కొల్పోయిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. భారత స్వాతంత్ర్యం పొందిన తర్వాత దేశంలో రైతుల కొరకు వ్యవసాయ సంస్కరణలు, కార్మికు ల కొరకు వ్యవసాయ సంస్కరణలు, కార్మికులకు కొరకు కార్మిక చట్టాలు, ప్రైవేట్ రంగంలో ఉన్న బొగ్గు గనులు, బ్యాంకులు, బీమా రంగం, ఆర్టీసి లాంటి సంస్థలను జాతీయికరణ కొరకు ఉద్యమా లు చేపట్టి సాధించటంలోనూ , స్టీలు, సిమెంట్, దేశ రక్షణకు సంబంధించిన అనేక ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో సిపిఐ నిర్వహిం చిన పాత్ర మరువలేనిదని, భారత పార్లమెంటరీ చరిత్రలో ఆనాడు ప్రధాన ప్రతిపక్షంగా ఉంటూ దేశ, ఆర్థిక, పారిశ్రామిక, వ్యవసాయ రంగాల అభివృద్ధికి ఆనాటి కమ్యూనిస్టు పార్టీ పార్లమెంట్ సభ్యులు భూపేష్‌గుప్తా, హిరెన్ ముఖర్జీ, ఇంద్ర జిత్ గుప్తా లాంటి కమ్యూనిస్టు మేధావులు విలు వైన సూచనలు దేశాభివృద్ధికి అందించిన ఘన చరిత్ర సిపిఐ దని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి నీళ్లు నిధులు నియామ కంలో జరుగుతున్న అన్యాయాలను ఎప్పటిక ప్పుడు పార్లమెంట్‌లోనూ, అసెంబ్లీలోనూ గళమె త్తిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, ప్రజా సమస్యల పైన, భూ సంస్కరణలు, ఇళ్ల స్థలా లు, పారిశ్రామి కీకరణ, వ్యవసాయ అభివృద్ధి తదితర అం శాలపై ఉద్యమాలు చేపట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, మాజీ ఎంఎల్‌ఏ యాదగిరిరావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ్మా, జిల్లా కార్యవర్గ సభ్యుల బుచ్చిరెడ్డి, మండల కార్యదర్శులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు సుదర్శన్‌రెడ్డి, వెంకటయ్య, వెంకటరమణ, జయ రాములు, వెంకటయ్య, మండల కార్యవర్గ సభ్యులు రామస్వామి, ఆంజనేయులు, విజేందర్ రెడ్డి, శైలేష్, రమేష్, అంజల్, వెంకట్రాములు, వెంగలయ్య, యాదయ్య, వెంకటయ్య ఉన్నారు.



## గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

**ప్రజాపక్షం/తుంగతుర్తి** : అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప వ్యక్తి సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మాజీ మార్కెట్ కమిటి చైర్మన్, గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు పులుసు యాదగిరి గౌడ్ అన్నారు. ఆది వారం మండల కేంద్రంలోని పద్మశాలి భవన్‌లో మండల గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన గౌడ సర్పంచులు, వార్డు మెంబర్లకు నిర్వహించిన ఆత్మీయ సన్మానంలో పాల్గొని మాట్లాడారు. గౌడ కులస్తులంతా ఐక్యంగా ఉండి సంఘటితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో తునికి సాయిలు గౌడ్, కవిత రాములు గౌడ్, పులుసు వెంకటనారాయణ గౌడ్, గోపగాని రమేష్ గౌడ్, తొట్ల సుధా కర్ గౌడ్ పాల్గొన్నారు.

## మంత్రిపై సోషల్ మీడియా ట్రోల్స్‌పై ఖండన



**ప్రజాపక్షం/నకిరేకల్** :మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై సోషల్ మీడియాలో వచ్చే అనుచిత వ్యాఖ్యలు, ట్రోల్స్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు.తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షు రాలు, నకిరేకల్ మున్సిపల్ కౌన్సి లర్ గాజుల సుకన్య శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ రాజకీ యాల్లో ప్రజల మన్ననలు పొందిన అగ్రనేతలలో ఒకరని,ప్రజల కోసం నిరంతరం సేవలందిస్తున్న నాయకుడని ఆమె పేర్కొన్నారు. న్యూస్ ఛానల్స్, వ్యూస్, రేటింగ్ కోసం ఆయనపై తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని అన్నారు.వ్యక్తిగత ఇమే జ్‌ను హాని పరుస్తుందని అన్నారు. కష్టం వచ్చినప్పుడు ఆయన ప్రజల కోసం అండగా నిలబడతారని ఆమె పేర్కొన్నారు. ఆయనపై తప్పుడు ప్రచా రాలు మానుకోవాలని ఆమె కోరారు.




## సిపిఐ 100 వసంతాల ముగింపు సభకు పెద్దఎత్తున తరలిరండి

సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




## నిర్లక్ష్య ప్రయాణం.. ప్రమాదాలకు కారణం!

**ప్రజాపక్షం/నకిరేకల్ :** సంక్రాంతి సెలవుల నేపథ్యంలోహైద రాబాద్‌విజయవాడ జాతీయ రహదారిపై రద్దీ పెరగ డంతో,ప్రమాదాల నివారణ కోసం పోలీసులు నకిరేకల్ శివా రులోని పద్మానగర్ హైవే క్రాసింగ్ జంక్షన్‌ను బారికేడ్లుతో తాత్కాలికంగా మూసివేశారు.అయితే ద్విచక్ర వాహనదా రులు పోలీసుల సూచనలను పట్టించుకోకుండా ఆబారికేడ్లును పక్కకు నెట్టి అక్రమంగా మలుపులు తిరుగుతున్నారు.అతివే గంగా దూసుకొచ్చే భారీ వాహనాల మధ్య నిర్లక్ష్యంగా రోడ్డు దాటడంతో ప్రమాద ముప్పు పెరుగుతోంది. ఈ చర్యల వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతూ తరచూజామ్‌లుఏర్పడు తున్నాయి. టూవీలర్ వాహనదారులబాధ్యతారాహిత్యం ప్రాణాలకు ముప్పుగా మారుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## క్రీడా దుస్తులు పంపిణీ

**ప్రజాపక్షం/మోతె :** మండలంలోని రాంపురంతడం గ్రామంలో కబడ్డీ క్రీడాకారులకు స్పోర్ట్స్ టీ షర్ట్స్, షార్ట్స్ సుమారు 20 మందికి బహుకరణ చేసినట్లు గ్రామ ఉపసర్పంచ్ బానోతు శైలజ మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యమ్మశ్రీను, గ్రామ అధ్యక్షులు లక్కుడు, విజయమల్సూర్, వీరేందర్, బాలాజీ, నాగేశ్వరరావు, మురళీమోహన్, విష్ణు, శోభన్, నరేష్, నాగు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వస్తాకొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వీరమల్ల సోమన్న, ముదిరాజ్ సొసైటి అధ్యక్షులు యాట రాజు, సొసైటి డైరెక్టర్ సింగారం వెంకన్నలతో పాటు బిఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, స్వామి, గణేష్, మధర్, శ్రీనివాస్, మల్లయ్య, పరమేష్, సోమయ్య, సతీష్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడు కృషి చేస్తానని నూతనంగా గెలిచిన సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన కొండమల్లేపల్లి గ్రామంలోని పశువుల సంత, పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటికలను పరిశీలించారు. గ్రామ అభివృద్ధికి దోహదపడేలా గ్రామంలోని పలు ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి డాకునాయక్, పశువుల సంత కాంట్రాక్టర్ దూదిమెట్ల శ్రీనివాస్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

## జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

**ప్రజాపక్షం/మోతె :** సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 11 నుంచి 14 వరకు జిల్లా స్థాయి క్రికెట్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు. మండలంలోని బుర్కచర్ల గ్రామంలో గ్రామయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను గ్రామ సర్పంచ్ ధరావత్ కవితరవి ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు శారీరక ధృడత్వాన్ని పెంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామ్‌సుందర్ రెడ్డి, కాసాని మధు కొండ ప్రసాద్, కొండా నరేష్, బి వెంకన్న, కె నాగరాజు, మహేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



# గ్రీన్ ట్రిబ్యునల్ బాధితులపై నిర్లక్ష్య వైఖరి

**ప్రజాపక్షం/కోదాడ:** చైన్నై గ్రీన్ ట్రిబ్యునల్ పేరిట కోదాడ చెరువు కట్ట పరిసర ప్రాంతాల్లో నివసిస్తన్న 372 పేద కుటుంబాలకు నోటీసులు వచ్చి 15 రోజులు గడుస్తున్నా స్థానిక ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి బాధితులను పరామర్శించకపోవడం దురదృష్టకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ విమర్శించారు. తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకే ప్రతిపక్షాలపై అనవసర విమర్శలు చేస్తున్నారని ధ్వజం ఎత్తారు. ప్రతిపక్షంగా బాధిత కుటుంబాలకు భరోసా ఇస్తే ఎమ్మెల్యే విమర్శలకు దిగటం విడ్డూరమని పేర్కొన్నారు. చెరువు విషయంలో చైన్నై గ్రీన ట్రిబ్యునల్ సుమోటోగా కేసు స్వీకరించిందని, నోటీసులు ప్రభుత్వ రెవిన్యూ అధికారులు జారీ చేశారని గుర్తు చేశారు. ఈ విషయంలో ప్రతిపక్షాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా హైద్రాబాద్, బెంగుళూర్‌లో విశ్రాంతులు తీసుకోవడం సరికాదని, ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి బాధితుల పక్షాన అధికారులు ఇచ్చిన సమాధానాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

# గ్రామాభివృద్ధిలో యాదవ సర్పంచ్‌లు కీలకపాత్ర



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గ్రామాభివృద్ధిలో యాదవ సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి బట్టు రమాదేవివెంకట్‌యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని యాదవ సంఘం భవనంలో మిర్యాలగూడ పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, యాదవ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు గుడిపాటి కోటయ్యయాదవ్‌ల అధ్యక్షతన నియోజకవర్గ వ్యాప్తంగా గెలుపొందిన యాదవ సర్పంచ్‌లను, ఉపసర్పంవలను శాలువాలు, పూల మాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సంఘం సభ్యులు జంగా లక్ష్మణ్‌యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. గెలుపొందిన సర్పంచ్‌లు వారి గ్రామాల్లో అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూ కీలకపాత్ర పోషించాలని అన్నారు. కార్యక్రమంలో పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, జడ రాములు, కంచుగట్ల లింగయ్య, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, గుడిపాటి మట్టయ్యయాదవ్, లక్ష్మణ్‌యాదవ్, రమణ, ఎల్లయ్య, మురళి, పుల్లయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జనుల రాజ్యాధికారమే లక్ష్యంగా ఉద్యమిస్తాం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలంతా ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. బీసీ సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్‌ను ఆదివారం ఆయన పట్టణంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరించి మాట్లాడారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని అన్ని రాజకీయ పార్టీలు బీసీలను వాడుకోని వదిలేస్తున్నారని అన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లు సాధించే దిశగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో యర్రబెల్లి దుర్గయ్య, దొనేటి శేఖర్, నాయుడు, లక్ష్మణ్, వెంకటేష్, లక్ష్మణ్‌నాయక్, క్రాంతి, సునీల్, కృష్ణకుమార్, కిరణ్, రవి, వెంకట్, సాయి, రాము, మహేష్, సైదులు, శ్రీనివాస్, సంతోష్‌కుమార్, జస్వంత్ పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో సద్దల చెరువు సమీపంలో పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అగ్రవర్ణాల పాలన అగమ్య గోచరంగా ఉందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న సారధ్యంలో భవిష్యత్తులో రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. 97 శాతం ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు ఉన్నారని 3 శాతం ఉన్న అగ్రవర్ణాలను గద్దె దించే సమయం వచ్చిందన్నారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, చాంద్‌పాషా, కుంభం నాగరాజు, నాగరాజు, లింగస్వామి, సైదులు పాల్గొన్నారు.

## ఇందిర మహిళా శక్తి చీరల పంపిణి



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూరు మధిర రాయికుంటపల్లిలో మోటకొండూర్ సర్పంచ్ భూమండ్ల జెయమ్మ శ్రీనివాస్, వార్డు సభ్యులు జూకంటి మదు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి తోడ్పడుతున్నారని, మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ పుస్తకాలను మహిళలకు పంపిణీ చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు సర్పంచ్, పాలకవర్గానికి గ్రామ ప్రజలు మహిళలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



## కల్యాణ మహోత్సవ కరపత్రిక ఆవిష్కరణ

**ప్రజాపక్షం/చింతలపాలెం (మేళ్లచెరువు) :** మేళ్ళచెరువు మండల కేంద్రంలో మొట్ట మొదటిగా నిర్మించినటువంటి శ్రీస్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానము నందు శ్రీమార్కండేయ సహిత శ్రీ భద్రావతి భావనారుషి దేవాలయ కళ్యాణ మహోత్సవ కరపత్రాన్ని భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఐరారియాలిటి పోశం నర్సిరెడ్డి వీరారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈనెల 25న రథసప్తమి రోజున స్వామివారి కళ్యామ మహోత్సవానికి ముఖ్య అతిధిగా రావాలని నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేవాలయానికి ఎటువంటి సహాయ సహాకారాలు కావాలన్నా అందిస్తానని తెలిపారు. అనంతరం పద్మశాలి కులబంధువులు మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భావనా ఋషి దేవాలయ కమిటి చైర్మన్ సామిలేటి రంగారావు, పద్మశాలి సంఘం నాయకులు మిట్టకోల సాయికుమార్, మామిడి కొండలు, దామెర్ల అంజి పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/అర్వపల్లి :** సిఎంఆర్ఎఫ్ నిధుల కింద మంజూరైన చెక్కులను మండల కేంద్రంలోని రామన్నగూడెం సాకలిగూడెం గ్రామానికి చెందిన పుల్కారం ఫాతిమా రూ.60వేలు, అక్కినెపల్లి అంజయ్య రూ.24వేల 500లు అందజేశారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన ఈ చెక్కులను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దరూరి యోగానంద ఆచార్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డిలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, జాజిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లాల ఖాజా, దేవస్థాన డైరెక్టర్ జెర్రిపోతుల సోమయ్య పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్



**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల కేంద్రంలో ఈగల్స్ కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్ఐ సందీప్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి మాట్లాడుతూ క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతాయన్నారు. ఇలాంటి టోర్నమెంట్లు గ్రామీణ ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు మోర్తాల వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తెల నారాయణరెడ్డి, పిక్లనాయక్ తండ సర్పంచ్ లకావత్ సైదులు, యరబోలు నాని, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు బాలచంద్రుడు, ఈగల్ టీం కమిటి మెంబర్స్ పాల్గొన్నారు.

## వాలీబాల్, క్రికెట్ కిట్టు అందజేత

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలోని అమ్మనబొలులో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బీస కృష్ణం రాజు గౌడ్ గ్రామ యూత్ సభ్యులకు వాలీబాల్ కిట్టు, క్రికెట్ కిట్టు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడాల నర్సమ్మ మల్లయ్య, ఉపసర్పంచ్ కోలా కృష్ణ, ఎఎంసి చైర్మన్ బీస భార్గవి, వార్డ్ మెంబెర్ బండి సాయి, పోలేపల్లి స్వామి యూత్ నాయకులు పాల్గొన్నారు.



## నాగరాజు కుటుంబానికి సంతాపం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తెలంగాణ రేషన్ డీలర్స్ అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ చక్రహరి నాగరాజు అకాల మరణానికి చింతిస్తూ ఆదివారం పట్టణంలోని జెజెనగర్‌లోని ఆయన నివాసంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాష్, బిఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వైవి, గోపగాని వెంకటనారాయణ గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎస్‌పి నీటిని మరో పది రోజులు కొనసాగించాలి

**ప్రజాపక్షం/అర్వపల్లి :** ఎస్ఆర్ఎస్‌పి నీటిని ఆలస్యంగా వదిలి రైతాంగాన్ని ఇబ్బందులు పాలు చేస్తున్నారని మరో పది రోజులు కొనసాగించాలని ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రైతులు నార్లు పెంచుకొని నీటి కోసం ఎదురుచూసి వరి నాట్లు వేసుకోవడం కోసం ఇబ్బందులు పడుతున్నారు. కానీ ప్రభుత్వం వారబందీ పద్ధతిలో నీటిని వదలడం వలన చివరి వరకు కూడా నీరందడం లేదని, కొన్ని కాలువల ద్వారా నీరు గ్రామాలకు అందలేదని పేర్కొన్నారు. చెరువులు, కుంటలు కూడా నిండే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున నీటిని మరో పది రోజులు అందజేయాలని కోరారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని సోలిపేట సర్పంచ్ పావని ఇంద్రసేనారెడ్డి అన్నారు. మండలంలోని సోలిపేట గ్రామంలో సోలిపేట ప్రీమియర్ లీగ్ ఉప్పల రాములు జ్ఞాపకార్థం వారి కుమారుడు ఉప్పల వినోద్ కుమార్ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతకు క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వం కూడా ఏర్పడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు రాజేశ్వర్ యాదవ్, ఉప సర్పంచ్ శిరీష రాజు యాదవ్, మాజీ సర్పంచ్ నవీన్ గౌడ్ పాల్గొన్నారు.

## గోదా అమ్మవారికి కూడారై ఉత్సవం

**ప్రజాపక్షం/వలిగొండ :** లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం వెంకటాపురం వలిగొండ మండలం యాదాద్రి భువనగిరి జిల్లా ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా దేవస్థానం యందు శ్రీ గోదా అమ్మవారికి కూడార్రై ఉత్సవం నిర్వహించవలెనది ఉత్సవం విశేషంగా గోదాదేవి గంగనాధుని తన చెల్లెలు గోపికలతో కలిసి ఈ విధంగా స్తుతించింది పాలు అన్నం మునిగేలా నెయ్యి పోసి ఆ మధురకాల పదార్థం మోచేయి వెంబడి కారునట్లు నీతో కలిసి కూర్చొని చల్లగా హాయిగా భుజించవలెనని కోరింది అందులో భాగంగా అమ్మవారిని 108 గిన్నెలతో పాయసం నివేదన చేయడమైనది. ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు, కార్యనిర్వాధికారి మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి పాడె మోసిన అయోధ్యరెడ్డి



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** స్నేహానికి అవధులు, అధికారాలు అడ్డం కావని, ఎల్లలు లేని స్నేహానికి, మిత్రునికి నిర్వచనంగా మారి నేటి తరానికి స్నేహభావం పెంపొందే విధంగా జరిగిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన తన చిరకాల మిత్రుడు పెండెం రవి ఆదివారం ఉదయం గుండెపోటుతో అకాల మరణం చెందాడు. తన మిత్రుని మరణవార్త తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి గ్రామానికి విచ్చేసి మిత్రుని పార్థీవదేహానికి కన్నీటి నివాళులు అర్పించారు. అనంతరం పెండెం రవి అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోసి, తన మిత్రునికి భుజం కాసి, మిత్రరుణం తీర్చుకున్నారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలియజేసి, వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని తెలిపారు. ఆయన వెంట తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, మండల అధికార ప్రతినిధి కోట సురేష్, గ్రామ సర్పంచ్ సోమల్ల వెంకటేష్, ఉప సర్పంచ్ పల్లె నరేశ్ గౌడ్ తదితరులు ఉన్నారు

# సంక్రాంతి కానుక కిట్లును ప్రారంభం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని కొండమడుగు గ్రామంలో సుర్వి రామచందర్ గౌడ్ జ్ఞాపకార్థం (ఎస్ఆర్‌జి) ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అందజేయనున్న సంక్రాంతి పండుగ నిత్యవసర వస్తువుల కిట్లును హైదరాబాద్‌లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వేణు గౌడ్ మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థంగా గ్రామంలోని ప్రతి ఒక్కరికి సంక్రాంతి పండుగకు వంటకాలకు అవసరమయ్యే 7 రకాలతో కూడిన తిను పదార్థాల, కిరాణా సామాగ్రి కిట్లను కానుకగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందిన వార్డు సభ్యులు మర్యాద పూర్వకంగా సుర్వి వేణు గౌడ్ అధ్వర్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రిని, భువనగిరి ఎమ్మెల్యేని భువనగిరి పరమేష్ పాల్గొన్నారు.

# గంగపుత్రుల క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘానికి చెందిన కాయవారి కటుంబ సభ్యుల కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగపుత్రులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం మునిపంపుల గంగపుత్రులు కాయ వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో కాయ ఆంజనేయులు, కాయ ఉపేందర్, ఉప్పలయ్య, ఉపేందర్, రాము, సాయిబాబు, గణేష్, మధుబాబు, సాయినాద్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండల కేంద్రంలో ఆదివారం ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు కొలుపుల హరినాథ్, ముదిరాజు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి దాసరి వీరన్నల ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దాసరి బాలరాజ్, ప్రధాన కార్యదర్శి నీరటి పరుశురాం, ఉపాధ్యక్షులు దాసరి బిక్షం, ముద్రబోయిన లక్ష్మయ్య, కార్యదర్శిగా దాసరి పులేందర్, కోశాధికారి ముద్రబోయిన కృష్ణ, సభ్యులుగా బండారి స్వామీ, నారబోయిన భీమేష్, అరిగే నాగరాజు, దాసరి కృష్ణ, కేశబోయిన వెంకన్న ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాదు విజయ్, చామకూరి నారాయణ, పంగ వెంకటేష్, దాసరి బాలకృష్ణ, నారబోయిన శ్రీను, బండారి రమేష్, నీరటి రమేష్, సోమ నరసయ్య, దాసరి రవి, నారాబోయిన కుమార్, నారబోయిన సుధాకర్, దాసరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ చార్జీలు పెంచడం బాధాకరం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పండుగ సమయాల్లో ఆర్టీసీ ప్రయాణీకులను దోచుకోవడం సర్వసాధారణమైందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ప్రతి రోజు హైదరాబాద్ నుంచి మిర్యాలగూడకు బస్సు చార్జీ రూ.330 ఉండేదని సంక్రాంతి సమయంలో ఏకంగా రూ.120 పెంచి రూ.450 చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ చార్జీలు పెంచమని ప్రభుత్వం చెప్పి పండుగ సమయంలో ఇంత పెద్ద ఎత్తున చార్జీలు పెంచి ప్రయాణీకులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు.






## వడ్డె ఓబన్న త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న సేవలు, ఆయన చేసిన త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలువాలని తెలంగాణ వడ్డెర మేలుకొలుపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఐఎన్‌టియుసి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం బొమ్మ దగ్గర వడ్డె ఓబన్న 219వ జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేటలో వడ్డె ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జ్యోతి కరుణాకర్, మడిపల్లి విక్రమ్, రాష్ట్ర కోశాధికారి సోమన్న, మహేష్, శివరాత్రి గోపి, వరికుప్పల నవీన్ పాల్గొన్నారు.

## నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/ఆలేరు :** టంగుటూరు గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నికను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామ కమిటీ కార్యవర్గ సమావేశంలో గ్రామ నాయకులు పాల్గొని నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా బండి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కల్లేపు నరేష్, ప్రధాన కార్యదర్శిగా జూకంటి గణేష్, కార్యదర్శిగా ఎలగందుల వెంకటేశ్, సహాయ కార్యదర్శిగా అవునూరి శ్రీనాథ్, కోశాధికారిగా జాలపు కొండల్ రెడ్డిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీతో గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

## గోదాదేవి రంగనాథస్వామి కల్యాణం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** వెంకటాపురం శ్రీలక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో గత 8 సంవత్సరాలుగా, 2018 సంవత్సరం నుండి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం(ఎగువ క్షేత్రం)లో శ్రీగోదా దేవి రంగనాథ స్వామి కళ్యాణం జరిపించడం జరుగుతుందని, ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ గోదా దేవి రంగనాథ స్వామి కళ్యాణం స్వస్తిశ్రీ చాంద్రమాన విశ్వావసు నామ సంవత్సర పుష్య బహుళ ఏకాదశి దివి 14న బుధవారం ఉదయం 9 గంటలకు జరుపుటకు నిశ్చయించారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి కృపకు పాత్రులు కాగలరని వెంకటాపురం గ్రామ సర్పంచ్ కర్రే మాధవి కరుణాకర్ గౌడ్ భక్తులను కోరారు.

## రోడ్డుకు అడ్డు ఉన్న చెట్ల తొలగింపు

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) :** మండల కేంద్రం మెయిన్ రోడ్డు నుంచి సోగుబావి మైసమ్మ గుడికి వరకు, కామునిగూడెం వరకు ఇరువైపులా రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తొలగించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ గ్రామ ఉపసర్పంచ్ నరేష్, మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్, బిఆర్ఎస్ మండల నాయకులు లోడి శ్రీనివాస్ గౌడ్, ఆరవ వార్డు మెంబర్ లోడి శ్రీనివాస్, లోడి మధు, లోడి శ్రీశైలం, లోడి మహేందర్, రాగటి మల్లేష్, బూడిది వెంకటేష్, లోడి రాజు, ఆలకుంట్ల మల్లేష్, బిఆర్ఎస్‌వి మండల నాయకులు కదిరె నవీన్, నాగం మధు, మాదా నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# కన్నుల పండువగా కుడారై మహోత్సవం

**ప్రజాపక్షం/హాలియా:** ధనుర్మాస పూజోత్సవాల్లో భాగంగా హాలియాలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కుడారై మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు.హాలియా లో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన కుడారై ఉత్సవంలో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలు స్వీకరించారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి దంపతులు ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇంటి ప్లాట్లు ఇచ్చేంతవరకు పనులు సాగనివ్వం




**ప్రజాపక్షం/మర్రిగూడ:** డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్వహిస్తున్న శివన్నగూడెం రిజర్వాయర్ పనులను నర్సిరెడ్డిగూడెం ముంపు గ్రామస్తులు రెండు రోజులుగా అక్కడే ఉండి పనులు చేయకుండా అడ్డుకుంటున్నారు.మేము నివాసాలు,భూములు,వదిలి సంవత్సరం గడుస్తున్న ప్రభుత్వము మాకు న్యాయం చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వందల సంవత్సరాలుగా మా తాతలు,తండ్రులు నివాసముంటున్న ఊరును వదులుకున్న ప్రభుత్వం కనికరం కూపడం లేదని ఆరోపిస్తూ పనులు నిలిపివేయించారు. పరిహారం అందితేనే ఆందోళన విరమింప చేస్తామని శబదం చేస్తున్నారు.

# ఈనెల 19న బహిరంగ సభ జయప్రదం చేయండి

**ప్రజాపక్షం /నాంపల్లి ;** లేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక వర్గ హక్కుల్ని కాలరాస్తూ,ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తూ, విద్యుత్ సవరణ చట్టం పేరుతో రైతులను ప్రజలను మోసం చేస్తున్న మోడీ ప్రభుత్వం పై సమరశీల ఐక్య ఉద్యమాలకు కార్మిక వర్గం, రైతాంగం సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య,సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీ నారాయణ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఆదివారం సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల జీపు జాతాను మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి,సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత,భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య,పిల్లి మోహన్, ప్రధాన కార్యదర్శి వట్టికోటి వెంకటయ్య,కోరే లలిత, గాదెపాక మరియమ్మపాల్గొన్నారు.



# సిఎం సహాయ నిధి పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం




**ప్రజాపక్షం/చండూరు:** సిఎం సహాయ నిధి పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రేస్ పార్టీ చండూరు మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి సహకారంతో చండూరు పట్టణానికి చెందిన గుంటి వెంకటేశం 70వేలు 500,సాయం రాములు 12వేల 500, పేర్ల గురుస్వామి 18వేలు,పందుల రామకృష్ణ 29వేలు, పగిలి చంద్రయ్య 37వేలు, దొమ్మటి శివాని 15వేల 500, మద్దోజు యశోద 28వేలు, దోమల వరలక్ష్మీ 19వేలు, సంగేపు ముత్తయ్య 29వేల 500,మొగుదాల భవాని 37వేలు, చీదేళ్ళ ఆంజనేయులు 48వేలు,ఇడుకోజు విజయలక్ష్మీ 20వేలు, పనస శివ రామకృష్ణ 23వేలు,ఈడ చిన్న నర్సింహ్మా30వేలు , సామ సైదిరెడ్డి 97వేల 500, చెలిమెళ్ల మల్లయ్య 60వేలు రూపాయలతో మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను ఆదివారం చండూరులో అనంత చంద్రశేఖర్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాతవెంకటేశ్ యాదవ్ , మాజీ సర్పంచ్‌లు కోడి గిరిబాబు, కల్మికొండ జనార్ధన్, నల్లగంటి మల్లేశం, నాయకులు సంకోజు బ్రహ్మం, కల్లెట్ల మారయ్య ,కారింగు రాంమూర్తి, భూతరాజు దశరథ , బెల్లంకొండ శేఖర్, పన్నాల లింగయ్య ,ఇరిగి వెంకటేశం ,బొమ్మగోని కిరణ్, దోటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ నియామం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ నూతన యాదాద్రి భువనగిరి జిల్లా సభ్యులకు ఐడి కార్డులు, నియామక పత్రాలను తెలంగాణ రాష్ట్ర కన్స్యూమర్ సెల్ ప్రెసిడెంట్ పోకల సాయికుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రెహ్మాన్ ఫయిాం, చీఫ్ జనరల్ సెక్రటరీ బాలస్వామి, మహిళ విభాగం ప్రెసిడెంట్ పద్మ ప్రియాంక, యాంటీ కరప్షన్ ప్రెసిడెంట్ సయ్యద్ రియాజ్ అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా శిరీష, జనరల్ సెక్రెటరీ కవిత, భువనగిరి టౌన్ జనరల్ సెక్రెటరీ శోభారాణి, భువనగిరి టౌన్ కన్వీనర్ కామాక్షి, టౌన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా శారద, టౌన్ వాలంటీర్ మెంబర్‌గా ప్రమీలకు నియామక పత్రాలతో పాటు ఐడి కార్డులను అందజేశారు.

# 'తపస్' రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మునిపంపుల వాసి



**ప్రజాపక్షం/రామన్నపేట :** మునిపంపుల గ్రామ ముద్దు బిడ్డ ఒక నిస్వార్థ నాయకుడు తెల్కలపల్లి పెంటయ్య తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం(టిపియుఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. పదవి కాదు, ప్రచారం కాదు సేవే లక్ష్యంగా నిస్వార్థ సేవ చేసే వ్యక్తి ఉపాధ్యాయుల కోసం స్వార్థం లేకుండా, శ్రమను లెక్క పెట్టకుండా, సమాజం కోసం జీవించేవాడని, సంఘం కోసం శ్రమిస్తూ నిశ్శబ్దంగా పనిచేస్తూ, దేశభక్తిని కార్యరూపంలో చూపించేవాడు. పేరు కోసం కాదు, దేశం కోసం ఉపాధ్యాయుల కోసం పని చేయడమే ధ్యేయంగా పెట్టుకొని తనకంటే సమాజం ముఖ్యం అనుకునే జీవితం, అదే నిస్వార్థ జీవన విధానంగా గడుపుతూ ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతూ సంఘం ఏ పని అప్పగించిన బాధ్యతగా నిర్వహిస్తూ పూర్తిచేసే వరకు శ్రమిస్తూ సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ చిన్న వయసులోనే జాతీయ భావజాలంపై ఎన్నో ఉద్యమాలు నిర్వహి స్తూ అంచలంచలుగా ఎదిగి విద్యార్థి పరిషత్ లో ఎన్నో బాధ్యతలు నిర్వహించి ఆ తరువాత ఉపాధ్యాయ సంఘంలో అనేక బాధ్యతలు నిర్వహించి ప్రస్తుతం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైనందుకు పెంటయ్యకు తపస్ మండల శాఖ, మండల ప్రాంత ప్రజ లు, నాయకులు అభినందనలు తెలియజేస్తున్నారు.

# పాలకవర్గానికి సన్మానం

**ప్రజాపక్షం/ఆలేరు :** స్పందన పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన శారాజీపేట గ్రామ సర్పంచ్ కంతి మధు, ఉపసర్పంచ్ దూడల శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి స్వప్నలను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్పందన పరపతి సహకార సంఘం అధ్యక్షులు కుర్షిద్ పాషా, ప్రధాన కార్యదర్శి పంతుల శ్రీనివాస్ పాల్గొని గ్రామాభివృద్ధి, ప్రజాసేవలో వారి సేవలను కొనియాడారు. గ్రామ అభివృద్ధికి పాలకవర్గం, అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్ల శారాజీపేట మరింత ప్రగతి సాధిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి దేవేందర్, దయ్యాల తులసిదాస్, డా.లక్ష్మ య్య, పెండ్యాల వెంకటేష్, కూరాకుల రాములు, చింతల రామకృష్ణ, నల్లగొని వెంకటేష్, భద్రయ్య, బచ్చ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/మాదుగులపల్లి :** మాదుగులపల్లి గ్రామానికి చెందిన గుండ్లపల్లి సంతోష్ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం స్థానిక సర్పంచ్ మరియు కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న ఆర్అండ్‌బి,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వైద్య ఆరోగ్య ఖర్చుల కోసం రూ.30వేలు స్థానిక సర్పంచ్ ఆరూరి నరేష్ ద్వారా ఆర్థికసహాయం అందజేశారు. గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు మంత్రాల వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెంల నర్సింహా,వూరిబింది సుధీర్ పరామర్శించారు.





# రంగ సాయి రెడ్డి సేవలు చిరస్మరణీయం

**ప్రజాపక్షం/నిడమనూరు:** నిడమానూరు మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు స్వర్గీయ ఎడవల్లి రంగశాయి రెడ్డి సేవలు చిరస్మరణీయమైనవని నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.ఆదివారం నిడమనూరు మండలంలోని తుమ్మడం లో రంగ సాయి రెడ్డి కుమారుడు ఎడవల్లి వల్లపు రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు రంగ సాయి రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు, ఈ సందర్భంగా అయన సేవలను గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ జెడ్పిటిసి కొండేటి మల్లయ్య, మేరెడ్డి వెంకట్రాహుల్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పోలే డేవిడ్ ,ఉన్నం సత్యనారాయణ, మరల చంద్రారెడ్డి పాల్గొన్నారు.

# క్రీడాకారులకు కిట్టు పంపిణీ



**ప్రజాపక్షం/నాంపల్లి:** క్రీడలతో పల్లె నుంచి ప్రపంచ స్థాయి గుర్తింపును పొందవచ్చునని యువకులు, క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రాందాస్ తండా మాజీ సర్పంచ్ మేగావత్ నీల రవినాయక్ పేర్కొన్నారు.ఆదివారం నాంపల్లి మండల పరిధిలోని పెద్దాపురం ఎంపీటీసీ పరిధిలోని జాన్ తండా,రాందాస్ తండా, నరసింహుల గూడెం,నేవిల్లగూడెం,పెద్దాపురం,గ్రామ క్రికెట్ క్రీడా కారులకు రాందాస్ తండా మాజీ సర్పంచ్ మేగావత్ నీల రవికుమార్ క్రికెట్ కిట్లు, త్రీ సెట్లు, పంపిణీ చేశారు. రాందాస్ తండా ఉపసర్పంచ్ మెగావత్ రమేష్ నాయక్, దీప్లా నాయక్,భీమ్ జి.వంశి గోపాల్ నాయక్ సర్దార్ నాయక్, వల్లి రామ్ లాల్, రమేష్ నాయక్, పందుల నరసింహ పల్లె లింగయ్య గౌడ్ పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి పనులకు శ్రీకారం




**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని సుంకిశాల గ్రామపంచాయతీ స్థానిక సర్పంచ్ కళకోండ దుర్గయ్య భివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు, వారు మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా సుంశాల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు. ఆదివారం గ్రామం పరిశుభ్రంగా ఉండాలని మురికి కాలువలు,రోడ్ల వెంట ఉన్న పిచ్చి మొక్కలు,కంపచెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎరుకల ఆంజనేయులు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు,నేతాళ్ళ రాములు, ఎరుకల రాములు సిపిఐ నాయకులు సుఖేందర్ రెడ్డి,శ్రీను, శేఖర్,గిరి,శేఖర్,గోవర్ధన్,రవి కాశయ్య,మారయ్య, శ్రీనాథ్ కృష్ణ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరిలో ఎమ్మెల్యే బత్తుల

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరిలోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు సాయి బాబా, రఘు తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధి పనులకు శ్రీకారం

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం) :** మండలంలోని పల్లెర్ల గ్రామంలో సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్ గ్రామ దేవతల దేవాలయాల వద్ద భక్తుల అవసరాల కోసం మంచినీటి సౌకర్య ఏర్పాట్లను చేశారు. పల్లెర్ల లోని దుర్గమ్మ దేవాలయం దగ్గర నీటి సౌకర్యం కోసం పనులను చేపట్టారు. పల్లెర్లలోని దుర్గమ్మ దేవాలయం, సిద్దాపురంలోని దుర్గమ్మ దేవాలయాల వద్ద మంచినీటి బోర్లను రిపేర్ చేయించారు.

## జర్నలిస్టులకు ఇచ్చిన మాట మర్చిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మునుగోడు ఉప ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని నియోజకవర్గంలోని జర్నలిస్టులను తన వ్యక్తిగత క్యాంప్ ఆఫీస్‌లో సమావేశం ఏర్పాటుచేసి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇచ్చిన మాట అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని మాదిగ జర్నలిస్ట్ ఫోరం (ఎంజెఎఫ్) జిల్లా అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్ అన్నారు. ఎన్నికల సమయంలో మీడియా మద్దతు కోసం జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపినట్లు చూపి ఎమ్మెల్యే గెలిచిన అనంతరం ఆ హామీని పక్కన పెట్టారని విమర్శించారు.

## కంప చెట్లను తొలగింపు



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని కొండూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఆదివారం కొండూరు నుండి మర్రిగూడ వరకు ఎరుగండ్లపల్లి నుండి కొండూరు వరకు రోడ్డు కిరువైపులా కంప చెట్లను, పిచ్చి మొక్కలను జెసిబి తో రోడ్డును లెవెల్ గా చేయిస్తున్నాడు. ఉప సర్పంచ్ జాల యాదయ్య,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/నల్గొండ టౌన్ :** పట్టణానికి చెందిన గీతా విజ్ఞాన ఉన్నత పాఠశాల 1989/90 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది.35 సంవత్సరాల తర్వాత కలసిన నాటి విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆనాటి గుర్తులను నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వినోలియా,దీపిక,రాధిక,పద్మారాణి,సురేఖ దీపిక,నీత,గీత,వింధ్య పాల్గొన్నారు.

## వార్డు మెంబర్‌కు సన్మానం

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ బల్గూరి నరేష్ రెడ్డిని ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఆదివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పలుసం రాజు, బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గోదా రంగనాథ స్వామి కుడారై మహోత్సవం





**ప్రజాపక్షం/నకిరేకల్ :** మండలంలోని చందుపట్ల గ్రామ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం కూడారై ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.108 గంగాలాలలో గోదా రంగనాథ స్వామికి విశేషంగా నైవేద్యాలు సమర్పించారు.మహిళా భక్తులు తులసి మాల,పుష్ప మాల కైంకర్యంలో పాల్గొని తిరుప్పావై పాశురాలను చదివి మంగళ హారతులు ఇచ్చారు. ఈసందర్భంగా దేవాలయ చైర్మన్ మేడవరపు కిషన్ రావు, సర్పంచ్ దిగోజులతా వెంకటాచారి మాట్లాడుతూ భోగి రోజున ఆలయంలో గోదా రంగనాథ స్వామి కళ్యాణం జరుగుతుందని తెలిపారు. గోదా భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :**మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం ఆలయంలో ధరణి మాసం సందర్భంగా ప్రధాన అర్చకులు మురళీధర చార్యులు ఆధ్వర్యంలో శ్రీగోదారంగనాధ స్వామి వారి కుడారై మహోత్సవం అంగరంగ వైభవంగా ఆదివారం నిర్వహించారు.ఈ మహోత్సవానికి నూతన గ్రామ సర్పంచ్ పగడాల పున్నమ్మ, సైదులు దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ శాగం నాగిరెడ్డి దంపతులు,శాగం అంజిరెడ్డి,సైదమ్మ దపంతులు,వి శ్రీనివాసరెడ్డి దంపతులు,భక్తులు హరిప్రియ,పద్మ,శ్వేత, సుజాత, జంగాల బ్రహ్మం,మహిళలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బేషరతుగా విధులలోకి తీసుకోవాలి



**ప్రజాపక్షం/మాడుగులపల్లి :**మండలంలోని కల్వల పాలెం గ్రామానికి చెందిన దాసరి నర్సయ్య,గజలాపురం గ్రామానికి చెందిన కుక్కమూడి వెంకటయ్య గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లను కొత్తగా గెలిచిన సర్పంచులు కావాలని కక్షపూరితంగా ఇటీవల విధుల నుండి తొలగించడం జరిగిందని,వారిని రాజకీయ పరమైన ఒత్తిళ్లకు గురి చేయకుండా వెంటనే తిరిగి విధులలోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లను విధులలోకి తీసుకోని యెడల భారీ ఎత్తున ఉద్యమం చేయడానికి అయినా వెనుకడబోమని హెచ్చరించారు.కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఎలిజాల రమేష్,సిఐటియు కమిటీ సభ్యుడు బొల్లంపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.



## ఫోటోగ్రాఫర్‌ల నూతన కార్యవర్గం

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** మండల ఫోటోగ్రాఫర్‌ల అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.ఆదివారం స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ మండల అధ్యక్షులుగా దంతూరి సతీష్ గౌడ్, కార్యదర్శి దుబ్బ కృష్ణ,కోశాధికారిగా నడిగోటి శీనువాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గౌరవ అధ్యక్షులు గౌరీదేవి నరసింహ,సలహాదారులు ముంత వెంకన్న, మాజీ అధ్యక్షులు కన్నెబోయిన నరసింహ,సోమ వెంకటరెడ్డి, చెరుకుపల్లి సూర్య గిరి, భాష, వెంకన్న శీను తదితరులు పాల్గొన్నారు.

## వీధిలైట్లు ఏర్పాటు

**ప్రజాపక్షం/మాడుగులపల్లి :** నాగార్జునసాగర్ నియోజకవర్గం మాడుగులపల్లి మండల పరిధిలోని గార్లకుంటపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ పెద్ది కృపాకర్ గౌడ్ గ్రామ అభివృద్ధి కొరకు సుమారు రూ.30వేలు వ్యయంతో వీధి లైట్లను వేయించడం జరిగింది. సర్పంచ్ పెద్ది కృపాకర్ మాట్లాడుతు గ్రామ సమస్యలపై ప్రత్యక దృష్టి సారించి,ప్రజల కొరకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజల సేవే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.





## ట్రాఫిక్‌పై పోలీసుల నిఘా

**ప్రజాపక్షం/నకిరేకల్ :** సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యాహైదరాబాద్‌విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను ఆదివారం నకిరేకల్ సీఐ వెంకటేష్ గౌడ్ స్వయంగా పర్యవేక్షించారు. హైవేపై ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా ముందస్తుచర్యలుతీసుకుంటూవాహనాలనుక్రమబద్ధంగా నడిపించారు.ప్రయాణికుల భద్రతే ప్రధాన లక్ష్యంగా పండుగరోజుల్లోకట్టుదిట్టమైన నిఘా కొనసాగుతోందని తెలిపారు. ప్రమాదాలు జరగకుండా వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్నూరు కాపులు ఏకం కావాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** రానున్న మున్సిపాలిటి ఎన్నికల్లో మున్నూరు కాపులు ఏకం కావాలని పలువురు మున్నూరు కాపు సంఘం నాయకులు కోరారు. ఆదివారం పట్టణంలోని 16వ వార్డు మున్నూరుకాపు సంఘం లింగగిరిలోని మామిడితోటలో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక మున్నూరుకాపు ఓట్లు కలిగిన నియోజకవర్గమైన హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అత్యధికంగా ము న్నూరు నాయుడు ఓట్లు కలిగిన 16 వార్డులో అత్యధికంగా 245 నుంచి 271 వరకు ఉన్నాయని, అధికార ప్రతిపక్షాలు కూడా మున్నూరు కాపులకే 16వ వార్డు సీటును తమకే కేటాయించాలని కోరడం జరిగింది.



## గంగపుత్రుల క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/రామన్నపేట :** మునిపంపుల గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘానికి చెందిన కాయ వారి కుటుంబ సభ్యుల కమిటి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగపుత్రులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం మునిపంపుల గంగపుత్రులు కాయ వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాయ ఆంజనేయులు, కాయ ఉప్పలయ్య, కాయ ఉపేందర్, కాయ రాము, కాయ సాయిబాబు, కాయ గణేష్, కాయ మధుబాబు, కాయ సాయినాథ్, కాయ రాహుల్ పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/నకిరేకల్ :** పట్టణానికి చెందిన వంగాల ఇస్తారీ అనారోగ్యంతో మృతి చెందారు.ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఇటీవల మృతి చెందిన వాడపల్లి పాండయ్య, రూపని ఇద్దయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మామిడికాయల నాగయ్యను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మునిసిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్, పన్నాల రాఘవరెడ్డి, సుకన్య,లింగాల వెంకన్న,వెంకన్న గౌడ్,మాధవరెడ్డి ఉన్నారు.

## పిఆర్‌టియు క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నకిరేకల్ :** పిఆర్‌టియు నకిరేకల్,కేతేపల్లి,శాలిగౌరారం మండల శాఖల ఆధ్వర్యంలో 2026 నూతన క్యాలెండర్, డైరీని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వంటల ఆనంద్ బాబు,నిమ్మచెట్టి బిక్షమయ్య, కోమటిరెడ్డి వెంకటరెడ్డి,జెల్లా రమేష్,పున్న శ్రీనివాస్,గుత్తా ప్రభాకర్ రెడ్డి,ప్రతినిధులు వట్టే సైదులు,చిక్కుల సుధాకర్,లగిశెట్టి సత్యనారాయణ,మారపాక నరసయ్య,సంగెం వెంకట మోహన్, మూడుదుడ్ల పద్మ,లోకసాని సునీత పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** బొల్లేపల్లి ఎస్ఎల్‌బీసీ కాల్వ నుంచి పెరిందేవిగూడెం నర్సన్న చెరువు వరకు ఉన్న అటవీ,బంచర భూముల్లో అక్రమంగా మట్టి తరలింపు జరుగుతోందని మానవ హక్కుల కార్యకర్త ఉబ్బని రాజు తెలిపారు.సర్వే నంబర్లు 317,318, 280ల లోని ప్రభుత్వ భూముల్లో రాత్రి వేళల్లో భారీ యంత్రాలతో మట్టిని తవ్వి తరలిస్తున్నారని ఆరోపించారు.ఈ అక్రమ చర్యల వల్ల పర్యావరణం దెబ్బతింటోందని,మూగజంతువులు,పక్షులకు ముప్పు ఏర్పడుతోందన్నారు. బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని,సంబంధిత రెవెన్యూ అధికారులు పర్యవేక్షణ చేపట్టి ప్రభుత్వ భూములను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

# సిపిఐ శత వసంతాల సభను జయప్రదం చేయండి




**-చిమ్మపుడిలో జనసేవా దళ్ శిక్షణ**



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ, జనసేవా దళ్ కవాతును జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని చిమ్మపుడి గ్రామంలో మండల స్థాయి జన సేవాదళ్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు చింతల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఐ వందేళ్ల ఉద్యమ ప్రస్థానంలో అనేక పోరాటాలు సాగించిందన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించిందన్నారు. వందేళ్ల చరిత్రలో నాటి స్వాతంత్ర్య పోరాటానికి నేటి వరకు ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తుందన్నారు. అదే స్ఫూర్తితో భవిష్యత్తులో ప్రభుత్వాలు అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలపై పోరాడుతుందన్నారు. ఈనెల 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శత వసంతాల ముగింపు సభతో పాటు జనసేవాదళ్ కవాతులో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జూల వెంకటేశ్వర్లు, శాఖ కార్యదర్శి గాడిచర్ల సత్యనారాయణ, నాయకులు షేక్ ఖాజాబీ, లక్ష్మా, చీనా, విష్ణుమూర్తి, రవి, పావురాల రాములు, వెంకటేష్, లక్ష్మి నారాయణ, నరేష్, అల్లు పెద్దిరెడ్డి, కాళంగి చిన్నపిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన టియుడబ్ల్యూజె (ఐజెయు) నాయకులు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా టియుడబ్ల్యూజె (ఐజెయు) నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిశారు. ఆదివారం వీడియోస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావును టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలువురు నాయకులు, జర్నలిస్టులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులకు, జర్నలిస్టులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె . రాంనారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు సామినేని మురారి, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైసా పాపారావు, జిల్లా నాయకులు వనం వెంకటేశ్వర్లు, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధానాచారి, నాయకులు పసుపులేటి సత్యనారాయణ, యేగినాటి మాధవరావు, ఏలూరి వేణుగోపాలరావు, గోసుల నాగేశ్వరరావు, కాకర్ల కళ్యాణ్చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు పూర్వ వైభవం

**-మాజీ ఎంఎల్ఎ సండ్ర**



**ప్రజాపక్షం/ తల్లాడ :** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు పూర్వ వైభవం రానుందని అందుకు పంచాయతీ ఎన్నికల్లో వచ్చిన విజయాలే నిదర్శనమని మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ ఎన్నికలు కార్యకర్తలకు మంచి జోష్‌ను నింపాయన్నారు. తల్లాడ మడలం నర్సారావుపేట గ్రామంలో బిఆర్ఎస్ మద్దతుతో గెలిచిన ఉప సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులను ఆదివారం వెంకట వీరయ్య సన్మానించారు. సన్మానానికి ముందు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటవీరయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థులకు ప్రజలు మంచి మెజార్టీతో గెలిపించారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రజలను ఎప్పుడు మోసం చేయదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, మండల నాయకులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, డి.వెంకటలాల్, మురళి, జివిఆర్, శనక్కాయల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ 20వ క్రికెట్ టోర్నీ






**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురంలో ఎమ్మార్పీఎస్ 20వ క్రికెట్ టోర్నీ జూనియర్ కళాశాల మైదానంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ముందుగా టోర్నీ నిర్వాహకులు ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా ముఖ్యఅతిథులుగా బహుమతి ప్రధానదాతలుగా హాజరైన నల్లగట్ల సత్య ప్రకాష్, వల్లెపోగు రమేష్, ములకలపల్లి గోపీనాథ్, లెనిన్ విజయ కుమార్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఆరోగ్యంగా ఆహ్లాదకరంగా ఉండటానికి దోహదపడతాయని అన్నారు. ఈసందర్భంగా క్రికెట్ టోర్నీ నిర్వాహకులను మెచ్చుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ద్వితీయ బహుమతి ప్రధానదాతలు ములకలపల్లి గోపీనాథ్ మాట్లాడుతూ ముందుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత మందకృష్ణ మాదిగను స్మరించుకుంటే వారి యొక్క వర్గీకరణ ఫలాలతో ఈ రోజు ప్రతి యువత అన్ని విద్య, వైద్య, అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని, అదే విధంగా క్రీడల్లో కూడా గొప్ప స్థాయిలో ముందుకు వెళ్లడానికి గ్రామీణ ప్రాంత క్రీడలు ఉపయోగపడతాయని వాటిని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఈసందర్భంగా 20వ క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్న నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసంపల్లి కృష్ణ మాట్లాడుతూ ఈ 20వ క్రికెటర్నీ కేవలం మాదిగల గుండె చప్పుడును తెలియపరిచే విధంగా మండలంలోని దాతలు నిర్వాహకులు క్రీడాకారు మాదిగ కులానికి చెందిన వారే కావడం విశేషమని అన్నారు. అనంతరం దళిత జర్నలిస్ట్ ప్రజాపక్షం రిపోర్టర్ గోపీనాథ్ ప్రజాపక్షం దిన పత్రిక క్యాలెండర్లను దళిత నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. టోర్నీని బహుమతి ప్రధాన దాతలు రిబ్బన్ కట్ చేసి టాస్ వేసి ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు కృష్ణ, సురేష్, రామకృష్ణ, శేఖర్, భాస్కర్, నరేష్, సాయి, అంబేద్కర్ యువత జగజీవన్ రామ్ కాలనీ వాసులు, మండల మాదిగ యువత, గ్రామ ప్రజలు, మీడియా ప్రతినిధులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## శతాబ్ది ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ తల్లాడ :** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవ ముగింపు సందర్భంగా ఈనెల 18న ఖమ్మంలో జరిగే మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రవణ్‌కుమార్ కోరారు. వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఖమ్మం జిల్లా చరిత్రలో కనీవినీ ఎరగని రీతిలో ఒక చారిత్రిక సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం తల్లాడలో జరిగిన మీడియా సమావేశంలో శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఆవిర్భావం నుంచి ఎర్ర జెండా పేదల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, కార్మికుల, రైతుల హక్కుల కోసం పోరాడిందన్నారు. అనేక నిర్బంధాలను తట్టుకుని ప్రజల పక్షాన నిలిచిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. జనవరి 18న జరగే సభకు ఐదు లక్షల మంది హాజరుకానున్నారని శ్రవణ్ తెలిపారు. గత పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తు పోరాటాలకు కార్యోనుఖ్ములను చేసే సభను జయప్రదం చేయాలని కోరారు. మీడియా సమావేశంలో రైతు సంఘం నాయకులు నల్లమోతు నర్సింహారావు, మండల కార్యదర్శి ఓర్సు రమేష్, నాయకులు స్వర్ణ రమేష్, పఠాన్ జాన్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందేలపై దాడి



**ప్రజాపక్షం/ తల్లాడ :** కోడి పందెల స్థావరాలపై పోలీసులు దాడి చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకోగా మరో నలుగురు పరారీలో ఉన్నారు. తల్లాడ ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... ఆదివారం మండల పరిధిలోని బాలపేట గ్రామ శివారులో కోడి పందెలు నిర్వహిస్తున్నారని తెలిసి ఆకస్మికంగా దాడులు నిర్వహించామన్నారు. దాడిలో ఇద్దరిని అదుపులోకి తీసుకోగా మరో నలుగురు పరారీలో ఉన్నారని నిందితుల నుంచి రూ. 19050 నగదు, నాలుగు కోళ్లు, 12 కత్తులను స్వాధీనం చేసుకున్నామన్నారు. వేముల శ్రీను గతంలో కూడా ఇటువంటి నేరాలకు పాల్పడినందున అతనిపై ప్రత్యేక కేసు నమోదు చేయబడుతుందన్నారు.కోడి పందాలు నిర్వహించినా, చైనా మంజాను ఉపయోగించి గాలి పటాలను ఎగురవేసిన తగు చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండలంలోని సూరారం గ్రామానికి చెందినబానోత్ నాగరాజు (38) ఉరి వేసుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సూరారం గ్రామానికి చెందిన భానోతు నాగరాజు, తండ్రి వెంకటేశ్వర్లు,కూలి పని అను అతను, తన భార్యతో ఉన్న మనస్పర్థల కారణంగా, గత కొంతకాలంగా ఇద్దరు వేరువేరుగా ఉంటూ జీవనం సాగిస్తున్నారు. తనకున్న టువంటి వ్యక్తిగత సమస్యల వలన, ఒంటరితనాన్ని భరించలేక, భార్యతో ఉన్నటువంటి మనస్పర్థల కారణంగా మనస్థాపం చెంది, తీవ్ర మనోవేదనకు గురి అయ్యి, ఆదివారం ఉదయం ఐదున్నర గంటల సమయంలో సూరారం గ్రామ శివారున గల తన చేను వద్దకు వెళ్లి అచటనున్న చెట్టుకు ఎడ్ల బండి పలుకుతాడుతో ఉరి వేసుకుని మృతి చెందాడు. తన కుమారుడు నాగరాజు మరణముపై తనకు అనుమానం ఉన్నదని, సమగ్ర స్థాయిలో దర్యాప్తు , విచారణ జరిపి న్యాయం చేయవలెనన్న మృతుడి తల్లి బానోతు జమ్మ (60) సంవత్సరాలు, ఫిర్యాదు పై జూలూరుపాడు పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గజ్జల శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు.

## ఘనంగా మణుగూరు కమ్మ మహాజన సేవా సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**-ముగ్గుల పోటీలు...ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు**





**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు కమ్మ మహాజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు కిన్నెర కళ్యాణ మండపం నందు ఘనంగా నిర్వహించారు. అందమైన రంగవల్లులతో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలో మొదటి బహుమతి మొరంపూడి దివ్య 5116 రు॥లు, ద్వితీయ బహుమతి తాత ఝాన్సీ కుమారి 3116 రూ॥లు, తృతీయా బహుమతి పిన్నమనేని ఉదయశ్రీ 1116 రూ॥లు గెలుపొందారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ప్రోత్సహిస్తూ అందరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

### పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం...

మణుగూరు కమ్మ మహాజన సేవా సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ పినపాక ప్రభాకర్ విచ్చేసి నూతన క్యాలండర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య వారి క్యాలెండర్లను అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమ్మ వారి సేవా సంఘాల మేనేజింగ్ కమిటీ మెంబర్ కంకణాల శివాజీ , మణుగూరు కమ్మ సేవా సంఘం అధ్యక్షులు ఉప్పలపాటి వెంకట రాంబాబు , ప్రధాన కార్యదర్శి తోటకూరి సతిష్ కుమార్, కోశాధికారి మానుకొండ ఉమాకర్, గౌరవ సలహాదారులు పుచ్చకాయల శంకర్, వీరపనేని చెన్నకేశవులు, కమిటీ సభ్యులు, సంఘసభ్యులు, మహిళలుపాల్గొన్నారు.